స్కెచ్

# రూపాయి

రచన: చిత్రభాను

నేను చిన్నపిల్లలు ఆడుకొనే ఆటబొమ్మను. యువకులకు ఊడుకెత్తించే ఉద్రేకాన్ని. మత్తెక్కించే మధువును వృద్ధులకు తోడు నీడను. నేను రూపాయిని.

మనిషి నాకు బానిస. వాడిని లక్షసార్లు లక్షవిధాల ఆడించగలను, ఆడించాను, ఆడిస్తాను. వ్యక్తి నాచేతిలో కీలుబొమ్మ, వీడడు నాచేతిలో పిరికిపంద. ప్రపంచం నాచేతిలో అణగి మణగి వుంటుంది. నేనంటే భయపడుతుంది. నాకు సలామ్ చేస్తుంది. విశ్వాన్ని తలక్రిందులు చేయగలను, చేస్తున్నాను. ప్రకృతి నా వశం. నేను స్రష్టను భ్రష్టను. నేను రూపాయిని.

ఈ విశాల విశ్వంలో దేవుడెవడైనా వుంటే వాడే నేను. న్యాయం నేను. పుణ్యం నేను. ప్రేమను నేను. సత్యం శివం సుందరాన్ని నేను. సత్ చిత్ ఆనందాన్ని నేను. ఇహలోకం నేను, పరలోకం నేను. శోకాన్ని నేను. హర్షాన్ని నేను. క్షమను మమతను లోకం నేను. నేను రూపాయిని.

నా ఝుంకారంలోని అలౌకిక మాధుర్యం వీణాపాణి వీణలో ఎక్కడిది? మహావిష్ణుని పాంచజన్య శంఖంలో ఎక్కడిది? కోకిల కుహూ కుహూ స్వరాల్లో ఎక్కడిది? గంధర్వస్త్రీల కంఠసీమలలో ఎక్కడిది? మురళీకృష్ణుని వేణుగానంలో ఎక్కడిది? మహేశుని డమరుకములోనా? దేవతల మృదంగ నాదాల లోనా? తలిరాకుల రెపరెపలలోనా? సెలయేటి గలగలలలోనా? ఊర్వశి కంకణ నిక్వాణాలలోనా? ఇంకెక్కడా లేదు. సప్తస్వరాల్ని అధిగమించి అష్టమ స్వరంలోని అతి మాధుర్యాన్ని నేను. నేను రూపాయిని.

ఓ ప్లేబ్యాక్ సింగర్స్! నా గానాలను ఆలాపించండి

ఓ భగవంతుని భక్తులారా! నన్ను ఆరాధించండి.

ఓ సత్యనారాయణ వ్రతాచరణులారా! నా వ్రతం సల్పండి.

ఓ రామాయణ భారత భాగవతాది పౌరాణికులారా! నన్ను పారాయణ చేయండి.

భవభయహరుడను నేను. శరణాగత రక్షకుడను. శ్వేతవర్ణుడను. మంగళాచరణుడను నేను.

నన్ను తిరస్కరించి నాకు విద్రోహం తలపెట్టే వాళ్ళు నాశనమవుతారు. వారిని ఎవ్వరూ రక్షించలేరు.

నేను జమీందారుని, చక్రవర్తిని, సమ్రాట్టును. దేవుడిని నేను. రూపాయిని నేను.

సీతకోసం వల్లకాక నాకోసంవల్లనే లంక మండిపోయింది. నాకు విభీషణుడంటే యిష్టం. నాకోసం వల్లనేకాని ద్రౌపది కోపంవల్ల కౌరవులు నాశనం కాలేదు. పాండవులంటే నాకిష్టం. బ్రిటన్ అమెరికాల నేర్పువల్ల జర్మనీ ఓడిపోలేదు, అదంతా నామోసంవల్లనే. బ్రిటన్ అంటే నాకెంతో యిష్టం.

నాలో వున్నంత ఆకర్షణ దేవతాస్త్రీలలోనూలేదు. ఎలిజబెత్ టైలర్ లోనూ లేదు. నాకున్నంత శక్తి చతుర్ముఖుడి దేవుడిలో కూడా లేదు. ఎల్లప్పుడు ప్రత్యక్షమయ్యే వాడిని దేవుడికన్న గొప్పవాడిని. నేను రూపాయిని.

ఓ కవీ! నీవు యాచిస్తావని నాకు తెలుసు సాహిత్య అకాడమీలో మెంబరుషిప్ కావాలన్నా, నీ పుస్తకం అచ్చు కావాలన్నా నీకు బిరుదు కావాలన్నా నన్ను ఆశ్రయించు. నీకు కావ్యసిద్ధి అవుతుంది.

ఓ విద్యార్థీ! జీరో మార్కులు తెచ్చుకొనడం నీకలవాటని నాకు తెలుసు. మెడికల్ లైన్‌లో సీటు కావాలన్నా, పి. హెచ్. డి. డిగ్రీ కావాలన్నా, ఫారిన్‌లో చదవాలన్నా, గవర్నమెంటు స్కాలర్ షిప్ కావాలన్నా నన్ను ఆశ్రయించు.

ఓ ఖూనీకోర్! నడి బజారులో లక్ష ఖూనీలు చేయి. ఫరవాలేదు. భయపడకు. నన్ను ఆశ్రయిస్తే నీకు శిక్ష పడదు.

సామ్రాజ్యాన్ని నాశనంచెయ్ భవంతులను కూల్చెయ్. స్త్రీ శీలాన్ని చెరిపెయ్ భూకంపాన్ని సృష్టించు. ఎన్ని చేయి - అవి నా కోసమే. నన్నే ఆశ్రయించు. నా శరణాగతుల జాబితాలో చేరు. నీవు బాగుపడాలంటే నా తోడు నీకవసరం. నేను సర్వశక్తిమంతుడిని. నేను రూపాయిని.

— హిందీ రచన ఆధారంగా


## శుభవార్త

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. కుష్టు, బొల్లి, కేన్సర్, క్షయ, పిచ్చి, నపుంసకత్వము, సంతానము లేని వారు గూడ శ్రీ యోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్స వల్ల దేహములోవున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును.

వివరములు కోరువారు పోస్టుఖర్చులకుఒకరూపాయి పంపవలయును.

అడ్రసు:

శ్రీ యోగాశ్రమము

పెదవాల్తేరు

విశాఖపట్టణము — 3